

రైతుకు మద్దతు ధర కల్పించాల్సిందే..!

○జిల్లాలో రైతు సంఘాల ఆందోళన

○ట్రాక్టర్లతో ర్యాలీ

○అక్కడక్కడా పోలీసులతో వాగ్వాదం

నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

స్వామినాథన్ కమిషనర్ సూచనల మేరకు అన్ని పంటలకు సి2 ప్లస్ 50 ప్రకారం మద్దతు ధరల అమలుకు గ్యారంటీ చట్టం తేవాలని రైతు సంఘాల సమన్వయ సమితి డిమాండ్ చేసింది. గురువారం నగరంలో రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో ఎబిఎం కాంపౌండ్ నుంచి గాంధీబొమ్మ సెంటర్ వరకు రైతులతో ప్రదర్శన నిర్వహించారు. ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పులిగండ్ల శ్రీరాములు మాట్లాడుతూ 2020లో మోడి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగిం చేందుకు మూడు నల్ల చట్టాలను అమలు చేసేందుకు ప్రయత్నం చేసింద న్నారు. ఆ చట్టాలు అమలు చేస్తే వ్యవసా య రంగం పూర్తిగా నిర్వీర్యమై పోతుందని, ఆ చట్టాలను రద్దు చేయాలంటూ ఏడాది పాటు రైతులు ఢిల్లీలో చలిని సైతం లెక్కచేయకుండా పోరాటం చేశారన్నారు. ఈ పోరాటంలో వందల మంది రైతులు మృతిచెం దారన్నారు. చివరకు రైతుల పోరాట పటిమకు కేంద్రం దిగొచ్చిందని తెలిపారు. ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా చట్టాలు అమలు చేసేందుకు ప్రయత్నం చేసిం దన్నారు. రైతులు ఉద్యమబాట పట్టడంతో నల్ల చట్టాలను అమలు చేయడం లేదని, పలు సమస్యల పరిష్కారానికి కృషి చేసా_మని ఇచ్చిన హామీలకు ఏడాది దాటుతున్నా నేటి వరకు అమలుకు నోచుకోలేదన్నారు. ఆ హామీలు అమలు చేయాలని దేశవ్యాప్తంగా రైతు సంఘాల ఆధ్వర్యంలో ట్రాక్టర్ ర్యాలీలు జరుగు తున్నాయన్నారు. అందులో భాగంగా ట్రాక్టర్ ర్యాలీని నిర్వహిం చేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. సిపిఎం రైతు సంఘం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్ మాట్లాడుతూ కేంద్రం వ్యవసా యాన్ని కార్పోరేట్ శక్తులకు అప్పగించకుండా ఉండేందుకు చట్టాలు అమలు చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. ఆ హామీలు అమలు చేయడం లేదన్నారు. ఇప్పటికైనా రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి చిరసాని కోటిరెడ్డి, సిపిఐ రైతు సంఘం నాయకులు షాన్‌వాజ్, బలిజెపల్లి వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగలపుల్లయ్య, రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు సునీత, రమణయ్య పాల్గొన్నారు.

సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాం..!

అర్హులకు ప్రభుత్వ ఫలాలు - 74వ గణతంత్ర దినోవత్సంలో కలెక్టర్ చక్రధర్‌బాబు

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని, అర్హులకు ప్రభుత్వ ఫలాలు అందిస్తున్నామని కలెక్టర్ చక్రధర్‌బాబు అన్నారు. 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా గురువారం స్థానిక పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో కలెక్టర్ జాతీయ పతాకావిష్కరణ ఆవిష్కరించారు. పోలీసు, ఎన్.సి.సి. దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చక్రధర్ బాబు మాట్లాడుతూ ప్రజలందరికీ 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎనలేని త్యాగాలు చేసిన స్వాతంత్ర్య సమర యోధులకు, భారత రాజ్యాంగ నిర్మాతలకు జోహార్లన్నారు. 1950వ సంవత్సరం జనవరి 26 మన దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖింపబడిన రోజు అన్నారు. అహింసయే ఆయుధంగా జాతిపిత మహాత్మాగాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, సుభాష్ చంద్రబోస్, టంగుటూరి ప్రకాశం పంతులు, అల్లూరి సీతారామరాజు, పొట్టి శ్రీరాములు లాంటి ఎందరో మహనుభావుల పోరాట ఫలితంగా 1947 ఆగష్టు 15వ తేదిన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారిచే రూపొందించబడిన భారత రాజ్యాంగం 1950 జనవరి 26 నుండి అమలులోకి వచ్చిందన్నారు. ఆనాటి నుండి భారత దేశము "సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా" అవతరించిందన్నారు. అప్పటి నుంచి ప్రతి "గణతంత్ర దినోత్సవం" ను జరుపుకొనుచున్నామన్నారు. . పారదర్శకతతో కూడిన సుపరిపాలనలో భాగంగా శాస్త్ర సాంకేతిక సహాయంతో నూతన విధానాలను అనుసరిస్తూ గ్రామాల సర్వతో ముఖాభివద్ధికి, సంక్షేమానికి పెద్ద పీట వేసి,జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రభుత్వం అమలు చేయుచున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలిపి, సంక్షేమ ఫలాలను అర్హులందరికీ వారి వారి ఇంటి వద్దకే అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆంధ్ర ప్రదేశ్ నిర్మాణంలో భాగంగా నూతన జిల్లాల, రెవెన్యూ డివిజన్ల పునఃవ్యవస్థీకరణ చేపట్టి అభివద్ధి ప్రథంలో ఉన్నత లక్ష్యాలను సాధించడానికి

మాట్లాడుతున్న కలెక్టర్ చక్రధర్‌బాబు

ప్రవేశపెట్టిన నవరత్నాలు వైఎస్ఆర్ రైతు భరోసా, వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ, 15 రకాల పింఛన్లు, పేదలందరికి ఇళ్లు వంటి ఎన్నో పథకాలను ప్రతిష్టాత్మకంగా గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా అమలుపరుచుట జరుగుచున్నదని తెలిపారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా సాధించిన వివిధ సంక్షేమ అభివృద్ధ కార్యక్రమాల ప్రగతి రాబోవు సంవత్సరాల కాలంలో చేపట్టే కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ చక్రధర బాబు వివరించారు.

జెండా వందనం చేస్తున్న కలెక్టర్ చక్రధర్‌బాబు, ఎస్‌పి

అలరించిన సాంస్కతిక కార్యక్రమాలు

నెల్లూరులోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, సిల్వర్ ఒకస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, రత్నం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు, చెముడుగుంటలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఇందుకూరుపేటలోని ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ బాలుర రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు, గొలగమూడిలోని ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ హై స్కూల్ విద్యార్థులు, ముత్తుకూరులోని ఏపీ సోషల్ వెల్ఫేర్ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కతిక కార్యక్రమాలు అలరించాయి.

ఆకట్టుకున్న ప్రభుత్వ శకటాలు

గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని అటవీ శాఖ, గహ నిర్మాణ శాఖ, వైద్య మరియు ఆరోగ్య శాఖ, మైక్రో ఇరిగేషన్, పంచాయతీ రాజ్, జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ, సమగ్ర శిక్ష, ఐటిడీఏ, స్రీ శిశు సంక్షేమ శాఖ మరియు అగ్నిమాపక శాఖలకు సంబంధించి, ఆయా శాఖలు అమలు చేస్తున్న సంక్షేమ అభివద్ధి కార్యక్రమాలపై నిర్వహించిన శకటాల ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రమాదం సంభవించినప్పుడు అగ్నిమాపక సిబ్బంది ఏ విధంగా విధులు నిర్వహిస్తుందో చూపిస్తూ చేపట్టిన ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. ఈ శకటాల ప్రదర్శనకుగాను సంయుక్తంగా జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ, అగ్నిమాపక శాఖల శకటాలకు మొదటి బహుమతి, ఐటిడిఎ, పంచాయతీ రాజ్ శాఖ శకటాలకు సంయుక్తంగా రెండో బహుమతి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, అటవీ శాఖల శకటాలకు సంయుక్తంగా తతీయ బహుమతి లభించింది. సంబందిత శాఖల అధికారులకు కలెక్టర్ మెమొంటోలను అందచేశారు.

ప్రశంసా పత్రాలు అందజేత

జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేసి తమ విధుల పట్ల ఉత్తమ సేవలందించిన 705 మంది ఉద్యోగులకు కలెక్టర్ చక్రధర్ బాబు, ప్రశంసా పత్రాలను అందజేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ శాసన మండలి సభ్యులు వాకాటి నారాయణరెడ్డి, బల్లి కల్యాణ్ చక్రవర్తి, జిల్లా జడ్జి యామిని, ఎస్.పి. విజయ రావు, జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్, కందుకూరు సబ్ కలెక్టర్ ఎస్.ఎస్. శోభిక, విక్రమ సింహపురి విశ్వ విద్యాలయం ఉప కులపతి ఆచార్య సుందరవల్లి, అడిషనల్ ఎస్.పి.లు హిమవతి, ప్రసాద్, సెబ్ జాయింట్ డైరెక్టర్ శ్రీలక్ష్మి,జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, డిసిఎంఎస్ ఛైర్మన్ వీరిచలపతి, విజయ డైరీ ఛైర్మన్ రంగా రెడ్డి, జంగం కార్పొరేషన్ ఛైర్మన్ వాగులేటి ప్రసన్న పాల్గొన్నారు.

ప్రశంసాపత్రం అందజేస్తున్న కలెక్టర్

గంప శేషన్న ఆశయాలను కొనసాగిద్దాం..

ప్రజాశక్తి-నెల్లూరు డెస్క్:గంప శేషన్న ఆశయాలను కొనసాగించేందుకు మండలంలోని ప్రతి కార్యకర్త కషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ తెలిపారు. నెల్లూరు రూరల్ మండలం, మాద రాజు గూడూరు గ్రామంలో స్థానిక శాఖ ఆధ్వర్యంలో కామ్రేడ్ గంప శేషయ్య సంతాప సభ జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న మూలం రమేష్ మాట్లా డుతూ గంప శేషన్న కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని గట్టిగా నమ్మి పార్టీ అభివృద్ధి కోసం , యువజన సంఘాన్ని నిర్మించేందుకు అనేకమందిని ప్రోత్సహించారన్నారు. సభకు నెల్లూరు రూరల్ మండల కార్యదర్శి ఆలూరు తిరు పాలు అధ్యక్షత వహించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అల్లాడి గోపాల్, బత్తల క్రిష్టయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం పుల్లయ్య, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఎన్. రఘు రామయ్య, నాయకులు నక్క రాధయ్య, ముత్యాల నాగయ్య, పూడిపర్తి జనార్ధన్, కాల్తిరెడ్డి రమణమ్మ, వేగూరు వెంకయ్య, పచ్చ మధు, కట్టా సతీష్, మేడబల్లి పెంచలయ్య, ఎం. పుల్లయ్య, డివైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఎంవి రమణ, జిల్లా అట్రాసిటీస్ కమిటీ మెంబర్ శేషం సుద ర్శన, కిరణ్, అంకయ్య, షాజీర్, వైష్ణవి, డి.నారాయణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం..

సిపిఎం మాజీ రాష్ట్ర కార్యదర్శి పి.మధు

ప్రజాశక్తి-దగదర్తి

దళితులపై జరుగుతున్న దాడులను నివారించకపోతే ఉద్యమిస్తామని సిపిఎం మాజీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యులు పెనుమల్లి మధు హెచ్చరించారు. ఇటీవల దళితులపై వరుసదాడులు జరుగుతున్న విషయం తెలుసుకొన్న ఆయన కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రితో కలిసి గురువారం బాధిత కుటుంబాలను పరామర్శించారు. వారికి ధైర్యం తెలిపారు. తొలుత దగదర్తిలో నూతనంగా నిర్మించిన జక్కా వెంకయ్య విజ్ఞాన కేంద్రంలో విలేకర్లతో మాట్లాడారు. జిల్లాలో దళితులపై వరుసగా దాడులు జరుగుతున్నాయన్నారు. ఉప్పలపాడు గ్రామానికి చెందిన రవి 2 ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకొని వరి నాటు వేశారన్నారు. అదే గ్రామానికి చెందిన మల్లాల వెంకయ్య తన కుటుంబ సభ్యులు కలిసి వరి నాటు వేసి ఉన్న పొలాన్ని అక్రమంగా ట్రాక్టర్ తో దున్నించారన్నారు. దీన్ని అడ్డుకున్న తరాల రవి కులం పేరుతో దూషించి తనపై దాడి చేశారని కేసు పెట్టినా ఇంతవరకు ఎస్ఐ కేసు నమోదు చేయలేదన్నారు. ఎస్ఐ సుమన్ పోలీస్ స్టేషన్‌కు తలారి రవిని పిలిచి అధికారం చేతిలో ఉందని ఇష్టారంగా దాడి చేశారన్నారు. ఈ సంఘటన సుమారు రెండున్నర నెల కావస్తున్న ఇంతవరకు వారిని అరెస్టు చేయలేదన్నారు. ఇటీవల ఉలవపాల పెట్రోల్ బంకుల పనిచేస్తున్న దళిత యువకుడు గోచపాతల తేజ పై బాడుగులు పాడు ఎంపిటిసి మహేష్ నాయుడు కాళ్లతో దాడి చేశారన్నారు.రాడ్డుతో కింద పడేసి కొట్టిన దశ్యం సీసీ కెమెరాలు రికార్డు అయిందన్నారు. జనవరి 12వ తేదీ చెన్నూరు గ్రామానికి చెందిన భార్య భర్తలు కలిసి దుకాణంలో చిల్లర సరుకులు కొనేందుకు వచ్చారన్నారు. సోము మల్లికార్జున రోడ్డుపై నిలుచుని బీడీ తాగుతుండగా "నన్ను చూస్తూ తాగుతావా అని ఎస్ఐ దుర్మార్గంగా అతనిపై ఇష్టాసారంగా దాడి చేశారన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్‌కు జీబులో ఎక్కించుకుని పోతుండగా గ్రామస్తులు పెద్ద ఎత్తున గుమిగూడి ఎస్ఐను అడ్డుకున్నారన్నారు. దళితులపై దాడులను నివారించకపోతే ఉద్యమిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆండ్ర మాలాద్రి మాట్లాడుతూ మండలంలో దళితులపై వరుసగా దాడులు జరుగుతున్నాయని తెలిపారు. మండలంలోని, ఎంపిడిఒ తహశీల్దార్, ఎస్ఐ, దేవాదాయ శాఖ అధికారులు కలిసి గ్రామంలో నెలకు ఒకసారి ఎస్సి, ఎస్టిలపై గ్రామ సభలు నిర్వహించాల్సిన అధికారులు గ్రామసభలు నిర్వహించకపోవడం దారుణమన్నారు. దళితులు పై దాడులు జరుగుతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తుం దన్నారు. ఈ నేపథ్యంలో దళితులపై దాడులను నివారించాలని కోరుతూ ఫిబ్రవరి 8న మడల స్థాయి సమావేశం నిర్వహిస్తామన్నారు. ఆ సమావేశంలో కార్యాచరణ రూపొందించుకుని ముందుకెళ్తామన్నారు. మండల కార్యదర్శి కర్ర పోలయ్య, నాయకులు విద్యాచరణ్, వంటేరు సుధాకర్, గోప సాని రమేష్, మంద మహేష్, మంద సీనయ్య, మారు బోయిన వెంకటం మణయ్య, చల్ల మాలాద్రి, గోప సాని వెంకట రమణయ్య, గొల్లపల్లి రామయ్య, చెంచురామయ్య, ఉప్పలపాడు, అనంతపురం, నారాయణపురం, దామవరం, చవటపుత్తెడు గ్రామస్తులు పాల్గొన్నారు.

బాధిత ప్రజలతో మాట్లాడుతున్న సిపిఎం మాజీ రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు

పాదయాత్ర జయప్రదం కోరుతూ పూజలు

నెల్లూరు : టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ బాబు చేపట్టనున్న యువ గళం 400 రోజుల పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ టిఎన్ఎస్ఎఫ్ జిల్లా నాయకుడు షేక్.వసీం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. గురువారం నగరంలోని ఆమని గార్డెన్స్ సమీపంలోని అభయాంజనేయ స్వామి విగ్రహం ఎదుట 400 టెంకాయలను ప్రత్యేక పూజలు నిర్వహించారు. టిఎన్ఎస్ఎప్ జిల్లా అధ్యక్షుడు షేక్. అమ్రుల్లా పాల్గొన్నారు.

రాపూరు : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర విజయ వంతం కావాలని కాంక్షిస్తూ మండలంలోని టిడిపి నాయకులందరూ మద్దిల మడుగులోని అయ్యప్ప దేవాలయంలో 108 టెంకాయలు కొట్టారు. ప్రత్యేక పూజలు చేశారు. రాపూరు మండల టిడిపి అధ్యక్షులు దందోలు వెంకటేశ్వర్ రెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

లోకేష్‌ను కలిసిన 'ఇంటూరి' కంచర్ల

ప్రజాశక్తి -కందుకూరు :టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శుక్రవారం నుంచి యువగళం పేరుతో చేపడుతున్న పాదయాత్ర విజయవంతం కావాలని కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆకాంక్షించారు. నారా లోకేష్‌తో పాటు ఎమ్మెల్యేలు, ఇన్చార్జులు, సీనియర్ నాయకులు గురువారం తెల్లవారుజామున తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్నారు. ఇంటూరి నాగేశ్వరరావు తోపాటు, తూర్పు రాయలసీమ పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ కూడా శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం నేతలు లోకేష్‌ని కలిశారు.

సింహాద్రిరావుకు ఉత్తమ సేవా పురస్కారం

ప్రజాశక్తి - లింగసముద్రం : నెల్లూరులో జరిగిన 74వ గణతంత్ర వేడుకల్లో గురువారం భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రం డైరెక్టర్ కట్టిపల్లి సింహాద్రిరావుకి ఉత్తమ సేవా పురస్కార అవార్డును కలెక్టర్ చక్రధర్‌బాబు చేతుల మీదగా అందుకున్నారు. సింహాద్రి రావు లింగసముద్రం ఎపిఎంగా పనిచేస్తున్నారు. ఆయన మాట్లాడుతూ ఆదరణ కేంద్రం ద్వారా అనాధ బాలలకు,నిస్సహాయ మహిళలకు అందించిన సేవలకు గుర్తించి ఈ అవార్డు ఇచ్చినందుకు జిల్లా కలెక్టర్‌కు,డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

కలెక్టర్ నుంచిఉత్తమ సేవా అవార్డును అందుకుంటున్న సింహాద్రి

ఘనంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు

పొదలకూరు : పట్టణంలోని అయ్యప్పనగర్ లో శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాల్లో భాగంగా నాలుగో రోజైన గురువారం ఘనంగా కార్యక్రమాలు జరిగాయి. సోమవారం నుంచి ఐదు రోజుల పాటు జరిగే విగ్రహ ప్రతిష్ట మహెూత్సవాన్ని ఆలయ ఛైర్మన్ బోయిళ్ళ.మాలకొండా రెడ్డి,రమణయ్య స్వామి,కమిటీ సభ్యులు కన్నులపండువగా నిర్వహిస్తున్నారు.

ఉత్తమ సేవా పురస్కారాలు అందజేత

ప్రజాశక్తి -గుడ్లూరు :గుడ్లూరులో వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ మారుతీరావు గహ నిర్మాణ శాఖ ఏఈ కాకర్ల వెంకటేశ్వర్లు మండలంలోని చిన్నలాటవరపి సర్వే దశరధికి ఉత్తమ సేవా అవార్డులు నెల్లూరు జిల్లా కలెక్టర్ చక్రధర్ బాబు చేతుల మీదుగా గురువారం అందజేశారు.

విద్యార్థికి అభినందనలు

ప్రజాశక్తి -కందుకూరు :టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న మాజీ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ కామాక్షి నాయుడు కుమారుడు చదలవాడ హేమచంద్‌ను జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయని ద్రోణాదుల అనురాధ ఆధ్వర్యంలో సన్మానించారు.్న జాతీయ అవార్డు గ్రహీత, విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు మల్లికార్జునరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువులతోపాటు క్రీడారంగంలో రాణించినప్పుడే వారికి మంచి భవి ష్యత్ ఉందని అన్నారు. ప్రధానోపాధ్యాయిని ద్రోణాదుల అనురాధ ఉందన్నారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-నెల్లూరు :75 ఏళ్ల స్వాతంత్ర్య భారతదేశంలో ప్రపంచంలోనే ఐదో ఆర్థిక శక్తిగా నిలవడం ప్రజల విజయమని కలెక్టర్ కెవియన్ చక్రధర్ బాబు పేర్కొన్నారు. గురువారం 74 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లో జాతీయ జెండాను కలెక్టర్ ఆవిష్కరించారు. తొలుత కలెక్టరేట్‌లోని మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలంకరణ చేసి ఘనంగా నివాళులు అర్పించారు. విద్యుత్ భవన్ కార్యాలయంలో гజాతీయ జెండా ను విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్ బి.వెంకట సుబ్బయ్య ఎగురవేశారు. కార్పొరేషన్ కార్యాలయంలో కార్యాలయంలో జాతీయ జెండాను కమిషనర్ హరిత ఆవిష్కరించారు. నగరంలోని ఆజాద్ సెంటర్‌లో ఇన్సాఫ్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవేడుకలు నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ సిరాజ్, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు అజీజ్ అహ్మద్ మాట్లాడారు.

ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో...

నెల్లూరు రూరల్ డైవర్స్ రోడ్డు సెంటర్ వద్ద ఆవాస్ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. తొలుత మసీదు కమిటీ సభ్యులు షేక్ దస్తగిరి సాహెబ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ సిపిఎం పార్టీ రూరల్ కార్యదర్శి బత్తుల కష్ణయ్య భవన నిర్మాణం కార్మిక సంఘం జిల్లా నాయకులు షేక్ ఖలీల్ ఆవాజ్ రూరల్ కార్యదర్శి సయ్యద్ మీరా అధ్యక్షులు షేక్ నజీర్ మాట్లాడారు.ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు సయ్యద్ అన్సర్ రూరల్ కమిటీ సభ్యులు షేక్ రియాజ్ షేక్షానవాజ్ షేక్ అన్వర్ పాల్గొన్నారు.

వెంకటాచలం : ప్రపంచంలోనే భిన్నత్వంలో ఏకత్వం గల ఏకైక దేశం భారత దేశమని, అందుకు భారతీయులందరూ గర్వపడాలని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో గురువారం ఘనంగా నిర్వహించిన 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు.తొలుత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రికి విద్యార్థులు మువ్వన్నెల జెండాలతో ఘన స్వాగతం పలికారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఉపకులపతి ఆచార్య జి ఎం సుందరవల్లి జాతీయ జెండా ఎగరవేశారు.

రాపూరు : వినాయక జూనియర్ కళాశాలలో 74వ గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు.విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రిన్సిపాల్ , లెక్చరర్స్ పాల్గొన్నారు. సివికె ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 74 వ గణతంత్ర వేడుకలు ఘ నంగా జరిగాయి. ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట్ నాయక్ పాల్గొన్నారు.

తోటపల్లి గూడూరు : మండల ప్రజా పరిషత్ అభివద్ధి అధికారి కన్నం హేమలతను మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అబి .నందించారు. 74వ గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని వెంకటాచలం ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో గురువారం ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి గోవర్ధన్ రెడ్డి సర్వేపల్లి నియోజకవర్గంలో విశిష్ట సేవలందించిన అధికారులను ప్రత్యేకంగా అభినందించి, మెమోంటోలు అందించి ఘనంగా సత్కరించారు. వివిధ ప్రభుత కార్యాలయాల్లో జెండాలను అధికారులు ఎగువరేశారు. వేడుకల్లో ఎంపీపీ ఉప్పల స్వర్ణలత, వైసీపీ కన్వీనర్ శంకరయ్య గౌడ్, పాల్గొని జెండా వందనం చేశారు.

గుడ్లూరు :ప్రభుత్వ కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఇన్‌ఛార్జి తహశీల్దార్ రమేష్, ఎంపీడీవో శ్రీనివాసులు రెడ్డి ,గుడ్లూరు సర్కిల్ సిఐ సుబ్బారావు ఎంపీపీ పులి రమేష్ వేడుకల్లో పాల్గొన్నారు.

లింగసముద్రం : తహశీల్దార్ సుధాకర్ తమ కార్యాలయంలో జెండా ఎగరవేశారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఓ చంద్రసేన్ జెండాను ఎగరవేశారు. ఎంపిపి పెన్నా కృష్ణయ్య పాల్గొన్నారు. పోలీస్ స్టేషన్‌లో ఉస్ఐ వెంకటేశ్వర్లు, ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ అనురాధ, లింగసముద్రం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పులి రాఘవులు,ఉన్నత లింగసముద్రం, పెద్దపవని, మొగిలిచర్ల, వీఆర్ కోట, ఎపి మోడల్ స్కూళ్లలో హెచ్‌ఎంలు కె.సూర్యప్రకాశ్‌రావు, యు.మాధవరావు, ఎ. ఉమామహేశ్వరరావు,ఎన్.ఇందిర, జెండా వందనం చేశారు.

పొదలకూరు : మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. తహశీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌త ఐ.ఎస్ ప్రసాద్, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపీడీఓ నగేష్ కుమారి, పోలీసు స్టేషను లో సీ.ఐ సంగమేశ్వర రావు, ఎస్.ఐ కరిముల్లా పాల్గొన్నారు.త

వలేటివారిపాలెం : ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల వద్ద జాతీయజెండాలను ఎగురవేశారు. వివిపాలెం ప్రగతి పబ్లిక్ స్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి భారీర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. నేకునాంపురం, పోలినేనిపాలెం, శాఖవరం, కొండసముద్రం, బడేవారిపాలెం, అయ్యవారిపల్లె తదితర సచివాలయాల్లోనూ సర్పంచులు, ఎంపిటిసిలు కొల్లూరి లక్ష్మమ్మ, అనుమోలు అమరేశ్వరి, గడ్డం భవాని, మన్నం వెంగమ్మ, దార్ల కోటేశ్వరమ్మ, డేగా వెంకటేశ్వర్లు, ఎంపిటిసి చింతలపూడి రవీంద్ర, సొసైటీ చైర్మన్ వడ్లమూడి రమేష్‌బాబు తదితరులు జెండా వందనంలో పాల్గొన్నారు. పోలినేనిపాలెంలో సచివాలయంకు ఉట్లపల్లి మాధవరావు జాతీయ నాయకులకు సంబంధించి 24 చిత్రపటాలను అందజేశారు.ఆయా కార్యక్రమాల్లో ఎంపిపి పొనుగోటి మౌనిక, జడ్పీటిసి ఇంటూరి భారతి, కరస్పాండెంట్ దాసరి తిరుమలరావు, మన్నం వెంకటరమేష్, కొల్లూరి గోవిందయ్య పాల్గొన్నారు. నలదలపూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్ దువ్వూరి కృపమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నెల్లూరులో...

కందుకూరు : ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ ఎన్‌సిసి యూనిట్ అనతి కాలములోనే జాతీయ స్థాయి గుర్తింపు పొందడం కాలేజీకి గర్వకారణమని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య హర్ష వ్యక్తం చేశారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరిం తచుకొని గురువారం కాలేజీలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవ వేడుకను ఎన్‌సిసి విద్యార్థులు రూపకల్పన చేయడం విశేషం. ఎన్‌సిసి లోగో అలంకరణ ఉత్సవాలలో హైలెట్ గా నిలిచింది. మార్చి ఫాస్ట్, రాష్ట్రీయ సెల్యూట్, రైఫిల్ డ్రిల్, పిరమిడ్ విన్యాసాలు వేడుకల్లో ఆకర్షణీయంగా నిలిచాయి. జాతీయస్థాయిలో నాలుగు రాష్ట్రాల్లో జరిగిన ఎన్‌సిసి కాంప్ లలో ప్రకాశ విద్యార్థులు విజేతలుగా నిలిచి మెడల్స్ సాధించారు. ఛత్తీస్ ఘడ్, ఒరిస్సా, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల కాంప్ లలో ట్రెక్కింగ్ లో జాతీయస్థాయి మెడల్స్ సాధించారని రామయ్య వెల్లడించారు.

కందుకూరు ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో...

టిడిపి కార్యలయాంలో : ఘనతంత్ర వేడుకలు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కందుకూరులో గురువారం నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు జాతీయ జెండాను ఎగురవేశారు. పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి కూనం నరేంద్ర ఉన్నారు.

టిఆర్ఆర్ కళాశాలలో. : టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వేడుకలు జరిగాయి. ప్రిన్సిపాల్ ఎమ్. రవి కుమార్ గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ఆరంభించారు. జాతీయ జెండాని ప్రిన్సిపాల్ ఎగురవేశారు.

కోర్టు కాంప్లేక్స్‌లో : గణతంత్ర దినోత్సవ వేడుకలో కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి విజయబాబు జాతీయ జెండాను ఎగురవేసారు. అడిషనల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ పూర్ణిమ దేవి, బార్ ప్రెసిడెంట్ వి శ్రీధర్ నాయుడు, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎల్ బ్రహ్మయ్య పాల్గొన్నారు.

అదాని కృష్ణపట్నం పోర్టులో...

ప్రజాశక్తి ప్రతినిధి -నెల్లూరు ఆదాని కష్ణపట్నం పోర్టులో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్యఅతిథిగా కష్ణపట్నం పోర్టు సిఇఒ జి జె రావు జాతీయ జెండాను ఎగరవేశారు. ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్రోద్యమ నాటి వీరుల త్యాగాలను ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. పర్యావరణ పరిరక్షణకు ఆదాని సంస్థ 2030 నాటికి 100 మిలియన్ల మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. భద్రతకు భరోసా ఇస్తూ వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ కాలుష్య నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఇటీవల నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి సిఇఒ బహుమతులను అందజేశారు. అదాని కష్ణపట్నం పోర్టు పరిపాలన భవనంలో అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. ఆదాని వరల్డ్ స్కూల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సి ఓ ఓ సంజయ్ జి వేణుగోపాల్ గణేష్ శర్మ వెంకటేష్ భాస్కరన్ వివిధ విభాగాల హెచ్ ఓ డి లు ఉద్యోగులు పాల్గొన్నారు.

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం చేస్తున్న పోర్టు సిఇఒ జిజెరావు

తైక్వాండో విజేతలకు గోల్డ్ మెడల్

ప్రజాశక్తి -కందుకూరు :పట్టణంలోని కేంద్రీయ విద్యాలయంలో 3వ తరగతి చదువుతున్న బి. శన్ను శ్రీతేజ్ అండర్ 20 కేటగిరీ బాలుర విభాగంలో అదే పాఠశాలలో,1వ తరగతి చదువుతున్న సాయి కీర్తన అండర్ 26 కేటగిరీ గర్ల్స్ విభాగంలో తైక్వోండోలో గోల్డ్ మెడల్ సాధించారు. వీరు ఎస్‌కె అబ్దుల్ సలాం ఆధ్వర్యంలో శిక్షణ తీసుకున్నారు. విద్యార్థుల ప్రతిభను, సామర్థ్యాన్ని గుర్తించి వారిలో క్రీడానైపుణ్యాని ప్రోత్సహించి వారికి తగిన సలహాలు సూచనలు ఇస్తున్నట్లు వారి తల్లితండ్రులు స్పోర్ట్స్ కోచ్ ఆర్ లక్ష్మణ్, ప్రిన్సిపాల్ టి. రవీంద్రకుమార్ అభినదించారు. కందుకూరు పట్టణంలోని కేంద్రీయ విద్యాలయంలో ఉపాధ్యులు, ప్రిన్సిపల్ టి. రవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం జరిగింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరు గౌరవవందనం స్వీకరించి తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శించారు. తలిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు సతీష్, మనోహర్, నాగేంద్ర, తేజ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు

రూ. 16 లక్షల ఆర్థిక సాయం

ప్రజాశక్తి -కందుకూరు :బాధిత కుటుంబాలకు రూ.16 లక్షల ఆర్థిక సహాయం సకాలంలో అందజేశాని టిడిపి నాయకులు కంచర్ల సుధాకర్ తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి కందుకూరు సభలో జరిగిన తొక్కిసలాటలో మరణించిన ఎనిమిది మంది మతుల కుటుంబాలకు డిసెంబర్ 30వ తారీకున ఒక్కొక్కరికి రూ.2లక్షల చొప్పున మొత్తం రూ.16లక్షల రూపాయలను తెలుగుదేశం పార్టీకేంద్ర కార్యాలయంనకు అందజేసినట్లు, ఆ పార్టీ కందుకూరు నాయకులు కంచర్ల సుధాకర్ తెలిపారు. గురువారం తాను తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్‌ను తిరుమల లో కలిసి సంఘీభావం తెలియజేసిన అనంతరం కందుకూరుకు విచ్చేసిన సుధాకర్‌ను పాత్రికేయులు నగదు విషయమై ప్రస్తావించగా, ఆయన గత నెల 30వ తేదీనే నగదును చెక్కు రూపంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంనకు అందజేసినట్లు తెలిపారు.

రాళ్లపాడులో పర్యటిస్తున్న మహిధర్ రెడ్డి

రాళ్లపాడులో ఎంఎల్ఎ

గుడ్లూరు : గుడ్లూరు మండలం రాళ్లపాడు గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన కోదండ రామస్వామి దేవస్థానం విగ్రహ ప్రతిష్ట సందర్భంగా కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి, ఎమ్మెల్సీ తమాటి మాధవరావు రాళ్లపాడుకు తరలివచ్చి దేవాలయాన్ని సందర్శించారు. నిర్వాహకులకి అభినందనలు తెలిపారు. సర్పంచ్ యనమల మంద శ్రీనివాసులు, నాయకులు దగ్గుబాటి ఎల్లయ్య ,అద్దంకి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

పార్టీని బలోపేతం చేయండి

ప్రజాశక్తి-కావలి
మహాజన సోషలిస్టు పార్టీని బలోపేతం చేస్తే బడుగు బల హీన వర్గాలకు రాజ్యాధికారం వస్తుందని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కన్వీనర్ పందింటి అంబేద్కర్,మాదిగపేర్కొన్నారు. గురువారం పట్టణంలోని "జర్నలిస్ట్ క్లబ్ "లో మహాజన సోషలిస్టుపార్టీజిల్లా కో కన్వీనర్ కోలగట్ల రమేష్ మాదిగ ,కావలి నియోజకవర్గ కన్వీనర్ ఏసుర త్నం మాదిగ ,జిల్లా మహిళా విభాగం ఇంచార్జ్ గీరా జానకి లతో కలసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం అయన మాట్లాడుతూ మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వై కె విశ్వనాథ్ ఈ నెల 31వ తేది జిల్లాపర్యటనకు విచ్చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ కోకన్వీనర్ కావలి శ్రీను ,మండల కన్వీనర్ కత్తి శివయ్య, మంచుప్రసాద్, గద్దెదొరబాబు, మనోహర్, యోహాను పాల్గొన్నారు.

సక్రమంగా అందని రేషన్ బియ్యం

ప్రజాశక్తి-మర్రిపాడు
మండలంలోని రాజుపాలెం గ్రామంలో రేషన్ బియ్యం సక్రమంగా అందడం లేదని గ్రామస్థులు ఆరోపించారు. ప్రతినెలా 1వ తేదీ నుండి 15లోపు లబ్దిదాలకు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాహనాల ద్వారా గ్రామాలకు వెళ్లి రేషన్ బియ్యం అందించేవారు. ఇటీవల రెండు నెలల నుండి సక్రమంగా బియ్యం పంపిణీ చేయ డంలేదని, పంపిణీ చేసే వాహనదారుడు అనారోగ్య కారణాలతో ఇంటి దగ్గర ఉండడంతో బియ్యంపంపిణీ చేయడం లేదని గ్రామస్థులు తెలిపారు.జనవరిలో రేషన్ బియ్యం సంక్రాంతి పండుగ వెళ్లినత ర్వాత ఇచ్చారన్నారు. రేషన్ షాపులో 15వ తేదీ తర్వాత రెండు రోజులు పంపిణీ చేస్తారని తర్వాత సమయం అయిపోయిందని డీలర్లు చెపుతున్నా రన్నారన్నారు. ఆ రెండు రోజుల్లో కొందరు కూలి పనులకు వెళ్తున్నారని, ముసలివాళ్ళు రేషన్ షాపుకు వెళ్లలేక అనెలబియ్యం వదులు కోవాల్సి వస్తుందని వాపోయారు. కొన్ని సందర్భా లలో సర్వర్ డౌన్, సిగ్నల్ ప్రాబ్లమ్, బయోమెట్రిక్ మెషిన్లు పనిచేయడంలేదంటు న్నారు . ఫిబ్రవరి రేషన్ బియ్యం సకాలంలో సరఫరా చేసి అందరికి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

పలువురికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-సీతారామపురం
సీతారామపురం బిట్:1 సచివాలయంలో సర్పంచి కొదవటికంటి భాగ్యమ్మ సహకారంతో నారాయణ హాస్పిటల్ వైద్యులచే ఏర్పాటు చేసిన ఉచిత వైద్య సలహా శిబిరంలో పలువురు గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేయడం జరిగింది. అవసరమైన వారికి నారాయణ హాస్పిటల్ లో ఉచిత వైద్యం, మందులను పంపిణీ చేస్తామన్నారు. ప్రతి శుక్రవారం ఉదయగిరి నుండి నారాయణ హాస్పిటల్ ఉచిత బస్సులు అందుబాటులో ఉన్నాయని శిబిరంలో పాల్గొన్న వారు హాస్పిటల్ తరపున ఏర్పాటుచేసిన బస్సులలో ఆసుపత్రికి వచ్చి ఉచితంగా వైద్యాన్ని పొందవచ్చున్నారు. వీలైనంతవరకు త్వరలో సీతారామపురం నుంచి కూడా ఉచిత బస్సులను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు. అడిగిన వెంటనే స్పందించి మారుమూల ప్రాంతమైన సీతారామపురంలో ఉచిత వైద్య సలహా శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు నారాయణ హాస్పిటల్ యాజమాన్యానికి సర్పంచి ధన్యవాదాలు తెలిపారు.

సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఆత్మకూరు నియోజకవర్గ మున్సిపల్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగం నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువొచ్చిన సిస్టం ను మున్సిపల్, పారిశుద్ధ్య కార్మికులు వారి మొబైల్స్ ద్వారా ప్రతి దినం 4 మార్లు లొకేషన్స్ నందు హాజరు తీసుకోవాలని ఇప్పటికే చాలా మున్సిపల్ కార్పొరేషన్ లలో కమిషనర్లు కార్మికులకు హుకుం జారీ చేశారు. గత సమ్మెలో ప్రభుత్వం అంగీకరించిన డిమాండ్ల మినిట్స్ ను ఇవ్వాలని, చనిపోయిన, రిటర్మెంట్ అయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు తిరిగి పనులు కల్పించాలని పిఎఫ్‌లో నెలకొంటున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ఆత్మకూరు టౌన్ మున్సిపల్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్‌కే. బాబు, బి.హజరత్తయ్య, కోశాధికారి చెంచయ్య,ఉపాధ్యక్షులు పి.కృష్ణయ్య, ప్రచార కార్యదర్శులు కె. నాగేంద్ర, డి.వాసు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అభివృద్ధి జరగాలంటే మళ్లీ టిడిపి అధికారంలోకి రావాలి

ప్రజాశక్తి-కొండాపురం
రాష్ట్రం అభివద్ధి చెందాలంటే మళ్లీ టీడీపీ అధికారంలోకి వస్తేనే అని ఉదయగిరి మాజీ శాసనసభ్యుడు బొల్లినేని వెంకట రామారావు అన్నారు. గురువారం ఆయన సత్య వేళ పంచాయతీలో తెలుగుదేశం పార్టీ ఉదయగిరి నియోజకవర్గ తెలుగు యువత నాయకుడు గద్దె రామకష్ణ నారా లోకేష్ పాదయాత్రకు మద్దతుగా జన్మస్థానం నుండి దేవస్థానం వరకు పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్రకు మద్దతు తెలుపుతూ మొదట స్థానికంగా ఉన్న నాగవరపమ్మ దేవస్థానం నుండి పోటీ చేయకుండా ఈయన ఎలా అన్నారు. ఇప్పటికే రాష్ట్రానికి ఎనిమిది లక్షల కోట్లు పప్పు భారాన్ని మిగిల్చిన ఆయన ఉద్యోగస్తులకు జీతాలు ఏమైనా పరిస్థితుల్లో ఉన్నారని హేళన చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గద్దె రాగయ్య, మందపల్లి మాధవరావు, భాస్కర్, చెరుకూరి వెంకటాద్రి, లక్ష్మీనరసింహం, పోల్నేని రమేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభయం సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-కావలి
కావలి పట్టణంలో అభయం అందిస్తున్న సేవలు అభినంద నీయమని కావలి డిఎస్‌పి వెంకటరమణ పేర్కొన్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా అభయం స్వచ్ఛంద సేవా సంస్థ స్థానిక రెడ్ క్రాస్ రక్తకేంద్రంలో గురువారం నిర్వహిస్తున్న మెగా రక్తదాన శిబిరాన్ని ఆయన సందర్శించి, రక్తదాతలను అభినందించారు.రక్తదానంతో సాటి ప్రాణాలను కాపాడడం ఎనలేని సంతప్తిని ఇస్తుందని కావలి సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ వెంకటరమణ పేర్కొన్నారు. ఈ శిబిరంలో 250మంది రక్తదానం చేశారు. పట్టణ సబ్ ఇన్స్పెక్టర్లు మహేంద్ర, మాల్యాద్రి రెడ్ క్రాస్, అభయం బాధ్యులు పాల్గొన్నారు.

పూజలు చేస్తున్న టిడిపి నాయకులు మాలేపాటి

'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి'

ప్రజాశక్తి-కావలి
. కావలి పట్టణ 6వ వార్డు కాలేరిగుంటలో గురువారం తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బనాయుడు ఆధ్వర్యంలో "ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి టీడీపీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ముందుగా పోలేరమ్మ దేవతకు మొక్కుకొని పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.కార్యక్రమంలో కావలి మున్సిపల్ మాజీ ఛైర్మన్ పోతుగంటి అలేఖ్య, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, పట్టణ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు చలంచర్ల రాజా, కత్తి సుధాకర్, తదితర పార్టీ నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మట్టి అక్రమ తవ్వకాలను ఆపాలి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాళెం
మట్టి అక్రమ తవ్వకాలను ఆపాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పులిగండ్ల శ్రీరాములు తెలిపారు. వివరాలమేరకు..మండలంలోని జొన్నవాడ గ్రామంకు పడమర గా 1/2 కిలోమీటర్ దూరంలో పెన్నా నదికి ఉత్తరం వైపున 2021 నవంబర్‌లో వచ్చిన అధిక వర్షాలకు కరకట్ట తెగి పెనుబల్లి, కాగోలుపాడు బాపనపాడు దామ రమడుగు గ్రామాల్లోకి నీరు వచ్చి పొలాల్లో మేట వేయడం, రోడ్లు తెగడం, ఇళ్లలోకి నీరు రావడం జరిగి అన్ని రకాలుగా ప్రజలు నష్టపోయారు. తెగిన చోట తాత్కాలికంగా మరమ్మతులు చేశారు. ఇప్పుడు అక్కడే కొంతమంది కట్టకు ఇరు వైపుల తువ్వమట్టిని ట్రాక్టర్ ల తో రాత్రులు అక్రమంగా తోలుతున్నారు. కట్టలను బలహీన పరుస్తున్నారు. స్థానిక అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఈ మట్టి తొలడం పెన్నా కట్టను బలహీన పరుస్తుందన్నారు. మరలా కట్ట తెగితే పొలాలో మేటలు మరలా వేస్తాయన్నారు. రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు.ఈ విషయమై విచారణ జరిపించి పొర్లు కట్ట నుంచి మట్టి అక్రమ రవాణాను ఆపుచేయించాలని కోరారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

ఎఎస్‌పేట:శ్రీ హజరత్ సయ్యద్ ఖాజా రహమతుల్లా నాయబ్ రసూల్ దర్గా ఆవరణలో దర్గా పీఠాధిపతి, ఉప పీఠాధిపతి ఆధ్వర్యంలో 74వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. దర్గా నాయబ్ సజ్జద జునేద్ పాషా దర్గా ఎస్టేట్ కార్యాలయం ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఎగురవేశారు. జెండా వందనం చేశారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సుభద్రమ్మ, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ నరేష్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీవో ఎం భాస్కర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జెండాలు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఉప పీఠాధిపతి జునేద్ పాషా మాటా ్డారు.కార్యక్రమంలో దర్గా సిబ్బంది యాత్రికులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఉద యగిరి:గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఆయా పాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. తహశీల్దార్, పోలీసు స్టేషన్, ఎంఇఓ, తదితర కార్యాలయాల్లో జెండాలు ఎగురవేశారు.కార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షులు మూలే వినయ్ రెడ్డి, ఉపాధ్యాయుల విద్యార్థులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మకూరు అర్బన్:గణతంత్ర దినోత్సవం వేడుకలను ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు , పాఠ శాలలు , కళాశాలలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయంలో జాతీయ జెండాను

జెఎస్ ట్రస్టులో ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

ఎగురవేసి గణతంత్ర దినోత్సవం గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ కేత వేణుగోపాల్ రెడ్డి , తహసిల్దార్ లక్ష్మీనరసింహ , ఎస్ఐ శివశంకరరావు పాల్గొన్నారు.

కొండాపురం:మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్, పోలీసు స్టేషన్, ఎంఇఓ, తదితర కార్యాలయాల్లో జెండాలు ఎగురవేశారు.పలువురు సిబ్బంది పాల్గొన్నారు

కలిగిరి:మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మెన్ మెట్టుకూరి చిరంజీవి రెడ్డి, ఎంపీపీ మెట్టుకూరి శిరీషారెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు ఆయా శాఖల అధికారులు, వైసీపీ నాయకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

విడవలూరు: మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం తహశీల్దార్ కార్యాల యం, పోలీసు స్టేషన్‌లో, తదితర కార్యా యాల్లో జెండాలు ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

అల్లూరు:స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద గురు వారం గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగింది. తహశీల్దార్, ఎంపిడిఒ, ఎంఇఒ, ఎంపిపి, వ్యవసాయ కార్యాలయాల్లో జెండాలు ఎగుర వేశారు.కార్యక్ర మంలో డిప్యూటీ తహశీల్దార్ చెంచయ్య, సీనియర్ అసిస్టెంట్ సుధీర్ తదితరులు ఉన్నారు.

మర్రిపాడు:గణ తంత్ర దినోత్సవం సందర్భంగా తహశీల్దార్, ఎంపిడిఒ, పోలీసు స్టేషన్, పాఠశాలల్లో జెండాలు ఎగురవేశారు.కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

వరికుంటపాడు
గణతంత్ర దినోత్సవ సందర్భంగా మండలంలోని జాతీయ పతాకం రెపరెపలాడింది. స్థానిక ఎంపీడీఓ, ఎంఇఒ, పోలీసు స్టేషన్, పాఠశాలల్లో జెండాలు ఎగురవేశారు.కార్యక్రమంలో ఎంపీపీ గవధ కట్ల వెంకట లక్ష్మమ్మ, మండల వైసీపీ కన్వీనర్ ఆంద్రా బాల గురవారెడ్డి, మల్లికార్జున ,తాతపుడి అభిషోలమ్ పాల్గొన్నారు.

సీతారామపురం:మండలంలోని ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలలు, పోలీసు స్టేషన్, తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల్లో గణతంత్ర దినోత్స జెండాలను ఎగురవేశారు. కార్యక్రమాల్లో పలువురు విద్యార్థులు, అధికారులు పాల్గొన్నారు.

కావలి: 74, వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం కావలి సిపిఐ ఆఫీస్‌లో నాయకుడు చేవూరుకొండయ్య జండా ఆవిష్కరణ చేయడం జరిగింది. కార్యక్ర మంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె , నాగరాజ్ మాట్లాడారు .కార్యక్రమంలో సిపిఐనియోజక వర్గసహాయ కార్యదర్శి పి ,బోసు, కె , నరసింహ, జి.రవికాంత్, మున్సిపల్ కార్మికులు, డ్రైవర్లు, పర్మినెంట్ వర్కర్లు పాల్గొన్నారు.

నెల్లూరు: 74వ గణతంత్ర వేడుకలను జెఎస్ ట్రస్టు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.తొలుత సిపిఎం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్ జెండాను ఆవిష్కరించారు.రాజ్యాంగ ప్రమాణ పత్రాన్ని ప్రజాశక్తి మేనేజర్ కె.కోటేశ్వరరావు చదివి వినిపించారు. కార్యక్రమంలో పిపిసి సూపరింటెండెంట్ రాజేశ్వరరావు, జెవివి ట్రస్టు నాయకులు భోగేశ్వరరావు, మేనేజర్ జయరామిరెడ్డి, నగేష్, పరంధామయ్య, ప్రజాశక్తి డెస్క్ ఇన్‌ఛార్జి యు.వి.రమణయ్య, సిబ్బంది కత్తి చిన్నాచ మహేష్, స్టోర్ స భ్యులు, యుటిఎఫ్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు

రైతుల ర్యాలీకి పోలీసులు ఆటంకం

ఆత్మకూరులో ఉద్రిక్తత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
పట్టణంలో రైతు సమస్యలపై అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్వహించనున్న రైతుల ర్యాలీ జరగకముందే పోలీసులు ట్రాక్టర్లతో ర్యాలీ చేయొద్దంటూ చేస్తే కేసులు బనాయిస్తామని చెప్పడంతో రైతులకు పోలీసులకు కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. ట్రాక్టర్లతో ర్యాలీ విరమించుకొని అనంతరం ఆత్మకూరు ఆర్టీసీ డిపో వద్ద నుండి కాలినడకతో ర్యాలీ నిర్వహించి మున్సిపల్ బస్టాండ్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడానికి అక్రమంగా తీసుకువచ్చిన మూడు వ్యవసాయ చట్టాల రద్దు కోసం ఏడాది పాటు రైతులు పోరాటం చేసి 786 మంది రైతులు ప్రాణాలర్పించి ఈ దేశంలో ఒక ప్రమాదకరమైన వ్యవసాయ నల్ల చట్టాలను ప్రాణ త్యాగంతో ఆపడం జరిగింది. ఆపినప్పుడు కేంద్ర ప్రభుత్వం రద్దు చేసుకునే క్రమంలో కొన్ని హామీలు ఇవ్వడం జరిగింది. అందులో ముఖ్యమైనది గిట్టుబాటు ధరకు చట్టం తెస్తామన్నారు. ఇంతవరకు గిట్టుబాటు చట్టం తేలేదు. ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం వారి సొంత పద్ధతుల్లో ఉన్నారు. ఉండడంవల్ల రైతాంగానికి తీవ్రమైన నష్టం జరుగుతుంది. ఆ రకంగా మొత్తం ఇవాళ ఉన్నటువంటి పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ లో విద్యుత్తు మీటర్లు బిగించడం చాలా ప్రమాదకరమె నటువంటిది రైతుల ఉత్పత్తులపై చాలా ప్రతికూలమైన ప్రభావం వస్తుంది. అదేవిధంగా రైతులకు గిట్టుబాటు ధర రావడం లేదు. పండించిన పంట అమ్ముకుంటే సకాలంలో డబ్బులు రావడం లేదు. ఎప్పటికీ కొంతమంది రైతులకు

ఉదయగిరిలో మాట్లాడుతున్న రైతు సంఘాల నాయకులు

డబ్బులు రావడంలేదన్నారు. రైతులకు ఎరువులు సకాలంలో అందడం లేదు పంట రుణాలు కూడా అందడం లేదని పలువురు ఎద్దేవా చేశారు. ఆ రకంగా రైతాంగం సంక్షోభంలోకి కూరుకుపోతూ ఉంది. దీనికి వ్యతిరేకంగా అన్ని పార్టీల అఖిలపక్షం తరఫున అన్ని రకాల రైతు సంఘాలు రైతుల పరిస్థితిని కాపాడాలని ఉద్దేశంతో గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగాన్ని ఈ దేశానికి అంకితం చేసిన రోజు తామే ఇవాళ ట్రాక్టర్లతో ర్యాలీ చేయడం కుదరదని అడ్డుకోవడం ఎంత వరకు సభ పని అన్నారు..రాజకీయాలకతీతంగా గ్రామ గ్రామాలలో కమిటీలు వేసి రైతుల సమస్యల కోసం పోరాడుతామని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం అఖిలపక్ష కన్వీనర్ కెవి శేషారెడ్డి, తెలుగు రైతు సంఘం నాయకులు చంద్రా వెంకటసుబ్బా నాయుడు, ఆత్మకూరు, తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మూలివెంగయ్య, కౌలు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి గంటా లక్ష్మీపతి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆత్మకూరు మండలం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లక్కు కష్ణ ప్రసాద్ , కష్ణమోహన్ , ఆత్మకూరు మండలం సిఐటియు అధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు, టిడిపి మండల అధ్యక్షులు సుంకర పెంచలయ్య చౌదరి ,సిపిఎం పట్టణం కార్యదర్శి డేవిడ్ రాజు , సిపిఎం నాయకులు ఎం. నాగేంద్ర , టిడిపి నాయకులు సిపిఐ నాయకులు బుర్రా శేషాద్రి , పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు , షబ్బీర్ , తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరి
రాష్ట్ర రైతు సంఘం పిలుపుమేరకు చేపట్టిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పై రైతు మెడలకు ఉరితాడు లాంటి మోటార్లకు మీటర్లు బిగించే పద్ధతిని ఆపాలని రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య మాట్లాడుతూ రైతు ప్రభుత్వం అనగా చెప్పుకునే వైసిపి ప్రభుత్వం కేంద్ర మాటలు విని రైతు మెడలకు ఉరితాడులు బిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమ పథకాలతో గొప్ప ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్న ముఖ్యమంత్రి రైతుల బాధలను పట్టించుకోవడం బాధాకరమన్నారు. వెంటనే రైతులకు అండగా నిలబడి రైతులకు ఉపయోగపడే చట్టమును చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పెరిగిన కరెంటు చార్జీలు బస్సు ఛార్జీలు నిత్యవసర వస్తువుల ధరలతో బాధపడుతుంటే ఇలా మోటార్లకు మీటర్ల బిగించడం విడ్డూరంగా ఉందని వెంటనే రైతు పక్షపాతిగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిలబడాలని ఆయన కోరారు.కార్యక్రమంలో ఎంపీటీసీ కాకు విజయ మండల రైతులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆత్మకూరులో ర్యాలీ నిర్వహిస్తున్న రైతు సంఘాల నాయకులు

సాహసమే 'కాటంరెడ్డి'ఊపిరి..!

..అడుగడుగున పూల వర్షం ..ప్రజాక్షేత్రంలో శంఖారావం

ప్రజాశక్తి-అల్లూరు
అల్లూరు మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి గురువారం ప్రజాక్షేత్రంలో ఎన్నికల శంఖారావాన్ని పూరించి నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారు.ఆయన అనుచర గణంతో అంగరంగ వైభవంగా భాజా భజంత్రీల నడుమ మండలంలోని నాగుల దేవి గుంటలో విస్తతంగా పర్యటించి సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామానికి ఆయన విచ్చేయడంతో మహిళలు,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూల వర్షం కురిపించారు. ముందుగా మండల కేంద్రం స్థానిక వినాయకుడి ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. అలాగే దొంగాలమ్మ ఆలయం, ఆంజనేయస్వామి ఆయన తండ్రి పర్యటించిన ప్రదేశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జమీందారీ వంశంలో జన్మించిన ఆయన అప్పటినుండి ఇప్పటివరకు సాహసమే ఊపిరిగా భావిస్తూ ఈ రాష్ట్రంలో చక్రం తిప్పిన అనేకమంది

పూలతో స్వాగతం పలుకుతున్న ప్రజలు

బడా నేతలను ఎదుర్కొన్న సంఘటనలు కోకొల్లుగా ఉన్నాయి. ప్యాకేజీలను పక్కనబెట్టి రాజీలేని పోరాటం కొనసాగించి రాజకీయాలకు సరికొత్త అధ్యాయాన్ని సష్టించారు. గతంలో చరిత్రను నెమరు వేసుకుంటే మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డితో ఢీకొని కీర్తిశేషులు వైఎస్ రాజశేఖర్ రెడ్డి కి వెన్నుదన్నుగా నిలిచారు. వైఎస్ పాదయాత్ర సమయంలో విరివిగా ధన సహాయం చేశారు. కాంగ్రెస్ పార్టీలో 2 ధపాలు ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ వైయస్ మరణాంతరం ఆ పార్టీకి స్వస్తి పలికి జగన్మోహన్ రెడ్డికి అన్ని విధాల సహకరించారు. తొలిసారిగా కావలి నియోజకవర్గం లో జగన్ ని ఈ జిల్లాకి పరిచయం చేశారు. అప్పటి ఓదార్పు యాత్ర సమయంలో దాదాపు 3 రోజులు జగన్మోహన్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి ఇంట్లో ఉంటూ ఆయా కార్యక్రమాలను చక్కబెట్టడం జరిగింది. మారిన రాజకీయ పరిణామాలు నేపథ్యంలో జగన్ తో విభేదించి రాష్ట్రంలో తొలిగా తిరుగుబావుటా జండా ఎగరవేసి అల్లూరు-బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం వరకు పాదయాత్ర చేసి నూతన అధ్యాయాకి శ్రీకారం చుట్టారు. నిత్యం పేద ప్రజలకు అండగా ఉంటూ విద్య నుండి వైద్యం వరకు అనేక సేవలు అందించారు. కరోనా కష్టకాలంలో ప్రజల ఓట్లతో పదవులు పొందిన అనేకమంది మా ఇళ్లకు ప్రవేశం లేదు ఎవరు రావద్దంటూ బోర్డులు పెట్టి మొహం చాట వేసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. కరోనా సమయంలో నిత్యం ఆయన అందుబాటులో ఉండి అనేక మందికి వైద్య పరంగా సేవలందించారు. శత్రువైన మిత్రుడైన ఇంటి తలుపులు ఎప్పుడూ తెరుచుకొని ఉంటాయి. రాష్ట్రము జగన్ గాలి ఉన్నప్పటికీ సర్వేలు అనుకూలిం చకపోయినా వ్యక్తిగత చరిష్మాతో తెలుగుదేశం పార్టీలో చేరి కావలి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి 87 వేల ఓట్లు సాధించుకుని అతి స్వల్ప మెజార్టీతో ఆయన ఓడిపోయారు. రాష్ట్రంలో వ్యక్తిగత ఓటు బ్యాంకు ఉన్న ఏకైక వ్యక్తి ఎవరన్నా ఉన్నారంటే విష్ణువర్ధన్ రెడ్డి అంటూ అనేకమంది సంబోధిస్తారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదే నాకు చివరి ఎన్నికలని ఆసక్తిగా సంబోధించారు. వయసు పైబడిన తరుణంలో నియోజకవర్గ ప్రజలు ఒక్కసారి ఆశీర్వదించాలని కోరారు. కొంత భావోద్వానికి గురై అనే అంశాలను వెల్లడించారు.

రేపు మూడు ద్విచక్ర వాహనాలు వేలం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్
ఆత్మకూరు సెబ్ కార్యాలయంలో కొన్ని కేసుల్లో పట్టుబడిన మూడు వాహనాలను 28 తేదీ శనివారం వేలం వేస్తున్నట్లు సెబ్ సిఐ బి .నయనతార గురువారం తెలిపారు. వేలంపాటలో పాల్గొనదలచిన వారు పది శాతం ధరావత్తు నగదు చెల్లించి పాల్గొన్నారు. హెూండా షైన్ వాహనానికి రూ.2 వేలు మోటో జీపి బైక్ కు రూ.1800. టీవీఎస్ ఎక్సెల్ కు రూ.1000 ధరావత్తు చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని పేర్కొన్నారు.

సింహాద్రిరావుకు అవార్డు ప్రదానం

ప్రజాశక్తి-బిట్రగుంట:నెల్లూరు పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన 74వ గణతంత్రదినోత్సవ వేడుకల కార్యక్రమంలో భవాని ఎడ్యుకేషనల్ సొసైటి ఆదరణకేంద్రం డైరెక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావు కి ఉత్తమ సేవ పురస్కార అవార్డ్ కలెక్టరు కెవిఎన్ చక్రదర్ బాబు ద్వారా అందుకున్నారు. కలెక్టర్‌కు ధన్యవా దాలు తెలిపారు.

ఆత్మకూరి ప్రసాద్‌కు అవార్డు

ప్రజాశక్తి-కావలి: పట్టణంలోని ఫారెస్ట్,కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఫారెస్ట్ బెస్ట్ బెస్ట్ అప్రిషియట్, కాంట్రాక్ట్, అవార్డు నుఫారెస్ట్, సబ్, డివిజనల్‌అధికారి ఆత్మకూరి ప్రసాద్ అందుకున్నారు. గురువారం ఫారెస్ట్,కార్యాలయంలో 74 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్ర మంలో ఫారెస్ట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రైతుకు అవార్డు ప్రదానం

ప్రజాశక్తి-మర్రిపాడు
మండలంలోని కంపసముద్రం గ్రామానికి చెందిన అభ్యుదయ రైతుగోపవరం కాంతారెడ్డి మండల ఉత్తమ రైతుగా కలెక్టర్ చక్రధర్ బాబు గణ తంత్ర దినోత్సవం సందర్భంగా అవార్డును అందుకు న్నారు.ఖరీఫ్ సీజన్ లో 10ఎకరాలలో తారా రకం సజ్జ పంట వేసి ఎటువంటి పురుగు మందులు వాడకుండా ఎకరాకు 15క్వింటాళ్ల దిగిబడి సాధించారని మండల వ్యవసాయాధికారి రామ్మోహన్ తెలిపారు.

అక్రమ మద్యం పట్టివేత ఇద్దరు నిందితులు అరెస్టు

ప్రజాశక్తి-సీతారామపురం
మండలంలోని పబ్బులేటీ పల్లి, పొలం గారి పల్లి గ్రామాలలో అక్రమ మద్యం అమ్మకాలు జరుపుతున్న ఇద్దరిని ఉదయగిరి ఎస్ఇబి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఉదయగిరి స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారి రవీంద్ర బాబు తెలిపిన వివరాల మేరకు.. రిపబ్లిక్ డే సందర్భంగా మండలంలో ఎక్కడైనా అక్రమ మద్యం అమ్మకాలు జరుగుతున్నాయా అని అనుమానంతో సోదాలు నిర్వహిస్తుండగా అక్రమంగా మద్యం అమ్ముతున్న పొలం గారి పల్లి గ్రామంలో కంచం రెడ్డి వెంకటేశ్వర్లు వద్ద 12 మద్యం బాటిళ్లుపట్టుకున్నారు. అదే విధంగా పబ్బులేటి పల్లి గ్రామానికి చెందిన మద్దినేని రంగనాయకులు వద్ద 13 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు. అదేవిధంగా బోడ సిద్దాయ పల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి వద్ద రెండు మద్యం బాటిళ్లు ఉండగా అతనిపై బైండోవర్ కేసు నమోదు చేశామన్నారు.

పేదల అభ్యున్నతికి కృషి

ప్రజాశక్తి-అల్లూరు
వచ్చే శాసనసభ ఎన్నికల్లో పోటీ చేస్తున్నందున ప్రజలందరూ సహకరించాలని అల్లూరు మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని నాగుల దేవి గుంట గ్రామం నుంచి ఎన్నికల శంఖారావం పూరించారు. ముందుగా వినాయకుడి గుడి, తదితర ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 లో కావలి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని ఇవే నా చివరి ఎన్నికలు అంటూ ప్రసంగించారు. గ్రామంలోకి చేరుకోగానే మహిళలు మంగళ హారతులు పూలతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

రాజ్యాంగానికి జగన్ సర్కార్ తూట్లు

ప్రజాశక్తి-అల్లూరు:భారత రాజ్యాంగానికి జగన్ సర్కార్ తూట్లు పొడుస్తుందని దళితులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత నేతలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్.మల్లి, గిరిజన నాయకురాలు బాపట్ల సత్యవతి, నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు దాసరి పోలయ్య తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ విధి విధానాలపై ధ్వజమెత్తారు. ఈ దేశానికి గణతంత్రం వచ్చిందని సంబరాలు జరుపుకుంటున్న నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీలకు పూర్తి స్వాతంత్రం రాలేదని వెల్లడించారు. గతంలో గొర్రెలు, గేదెలు,సెంట్రింగ్, చిరు వ్యాపారాలు నిర్వహిం చుకునేందుకు కార్పొరేషన్లు దోహదపడ్డాయని వివరించారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం గాక జగన్ రాజ్యాంగం అమలవుతుందని ఎద్దేవ చేశారు. రాబోవు రోజులలో ఈ ప్రభుత్వానికి గుణ పాఠం చెబుతామని హెచ్చరించారు.

లోకేష్ పాదయాత్రకు సర్వం సిద్ధం

ప్రజాశక్తి-అల్లూరు:తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువ గళం పేరుతో చేపడుతున్న పాదయాత్రకు ప్రతి ఒక్కరూ సంఘీభావం తెలపాలని తెలుగుదేశం పార్టీ నేతలు వెల్లడించారు. గురువారం మండల కేంద్రం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాత్రికేయులు సమావేశం నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు బీద గిరిధర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం ఈ కార్యక్రమాన్ని తలపెట్టడం జరిగిందని వివరించారు. 4 వందల రోజులలో 4 వేల కిలోమీటర్లు ఈ పాదయాత్ర కొనసాగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బుల్లా కష్ణారెడ్డి, నెల్లూరు నిరంజన్ రెడ్డి, విడవలూరు దశరథ రామిరెడ్డి, అరగల రమణయ్య,రామిశెట్టి కష్ణ చైతన్య, అంబటి రాజేంద్ర, రాజశేఖర్ బాబు,జగన్మోహన్ రావు తదితరులు ఉన్నారు.